# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది: 18 ఫిబ్రవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు గారు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

**ఆర్యా,**

**విషయం : పిఏసియస్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని కోరుతూ....**

ప్రాధమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో (పిఏసియస్) 6 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. 2014 ఏప్రిల్ 1 నుండి వీరికి వేతన సవరణ అమలు కావాల్సి ఉన్నప్పటికీ నేటికీ అమలు జరగలేదు. నాలుగున్నరేళ్లుగా వేతన సవరణ కోసం ఎదురు చూస్తున్న పిఏసియస్ ఉద్యోగులకు నిరాశే ఎదురయ్యింది. వారి పనిపరిస్థితులపై పరిశీలన చేసి నాబార్డు మార్గ దర్శకాలకు లోబడి వేతన సవరణపై సిఫార్సులు చేయడానికి 2016లో రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని కూడా వేసింది. కమిటీ తన సిఫార్సులను 2017లో సమర్పించినా ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు. జివో నెం.151 ద్వారా పిఏసిఎస్ ఉద్యోగుల వేతనాలు సవరణ చేసే బాధ్యత తనదేనని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పుడు ప్రభుత్వం మాట మార్చి పిఏసీఎస్ ఉద్యోగులతో ప్రభుత్వానికి సంబంధం లేదని వాదించడం సరికాదు. తమ న్యాయమైన డిమాండ్లపై నిరవధిక సమ్మె చేపట్టిన సందర్భంలో జనవరి 23న రాష్ట్ర సహకార శాఖా మంత్రి వేతన సవరణపై వాగ్దానం చేసి సమ్మె విరమింపజేశారు. వేతన చెల్లింపు సామర్థ్యం లేని సంఘాలకు అప్కాబ్ తాత్కాలికంగా నిధులు అందిస్తామని ప్రకటించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం పిఏసియస్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడమే. ప్రత్యామ్నాయ వనరులు కూడా అందుబాటులో ఉన్నందున పిఏసియస్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కమిటీ సిఫార్సుల మేరకు వేతన సవరణ చేయాలని కోరుతున్నాను.

విప్లవాభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి